కూకట్‌పల్లి అభివృద్ధిపై... అబద్ధాలు ప్రచారం చేసే వారికి...

# లోక్‌సత్తా పార్టీ ఛాలెంజ్

కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా

## డా॥ జయప్రకాష్ నారాయణ్

### శాసనసభ గౌరవాన్ని పెంచడంతోపాటు ...


- నియోజకవర్గ అభివృద్ధికి 761 కోట్ల రూపాయల నిధులు సాధించారు.
- 400 సార్లకు పైగా నియోజకవర్గంలో పర్యటించారు
- వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కబ్జా కాకుండా కాపాడారు
- మంచినీటి కోటా రెట్టింపు చేయించారు
- ఎంతో శ్రమపడి హైటెక్ సిటి ఫ్లై ఓవర్ పూర్తి చేయించారు
- ప్రభుత్వ పాఠశాలల్లో 74 తరగతి గదులు, టాయిలెట్లు కట్టించారు.
- యూసఫ్‌నగర్ బస్తీని దత్తత తీసుకొని ఒక మంచి కాలనీగా అభివృద్ధి చేశారు.

ఇంకా ఎన్నో చేశారు (వివరాలు లోపలి పేజీల్లో...)

**ఇవి రుజువు చెయ్యడానికి మేం సిద్ధం...! మరి... మీరు ...?**

## నిజం తెలుసుకోండి...

## నిజాయితీని గెలిపించండి






**లోక్‌సత్తా చేసిందే చెప్తుంది...చెప్పింది చేసి చూపిస్తుంది...**

2009 నుండి ఇప్పటిదాకా తెలంగాణ, సమైక్యాంధ్ర ఉద్యమాలు, సమ్మెలు, నిరసనలతో రాష్ట్రంలో పాలనే లేకుండా పోయింది. ముగ్గురు ముఖ్యమంత్రులు మారడం, ఇప్పుడు రాష్ట్రపతి పాలన రావడం.. ఇలా అయిదేళ్ళుగా రాష్ట్రాభివృద్ధి అడుగంటిపోయింది. అయితే, మన ఎమ్మెల్యే డా॥ జేపీ మాత్రం తన వ్యక్తిగత పలుకుబడిని, తన అనుభవాన్ని ఉపయోగించి మన కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించారు.

ఈ అయిదేళ్ళలో కార్పొరేటర్లు, ఎంపీల సహకారంతో జేపీ సాధించిన ప్రగతిలో ముఖ్యాంశాలు.

## నీటి సరఫరా రెట్టింపు

- జేపీ ఎమ్మెల్యే కాకముందు కూకట్‌పల్లి నియోజకవర్గంలో రోజుకి 80 లక్షల గాలన్ల మంచినీరు సరఫరా జరిగేది. జనాభా ప్రకారం నియోజకవర్గానికి రావలసిన నీటికన్నా చాలా తక్కువ వచ్చేది. దీన్ని లెక్కల ప్రకారం రుజువు చేసి నీటికోటా 180 లక్షల గాలన్లకు పెరిగేలా చేయగలిగారు.
- నగరానికి చెందిన మిగిలిన ఎమ్మెల్యేలను కలుపుకుని కృష్ణ ఫేజ్ 3 కోసం ప్రభుత్వాన్ని ఒప్పించారు.
- నీటి సరఫరా మెరుగుపరచడం కోసం 16 కోట్ల 84 లక్షలతో 301 పనులు చేపట్టగా, 256 పనులు పూర్తయ్యాయి.
- 8 కోట్ల 90 లక్షలతో బోర్లు వేయించడం, రిపేర్లు చేయించడం లాంటివి జరిగాయి.

## పారిశుధ్యం :

- కైతలాపూర్, రంగనాయకుని చెరువు దగ్గర మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయించారు. మరో కేంద్రం నిర్మాణంలో వుంది.
- చెత్త డంపింగ్ కోసం అత్యంత ఆధునాతన డంపింగ్ యార్డు ఏర్పాటు చేయించారు.
- అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం, నిర్వహణ కోసం 31 కోట్ల 71 లక్షల నిధులు ఖర్చు చేసారు.
- నాలాల పూడిక తీత కోసం 108 పనులు చేపట్టి అన్నింటినీ విజయవంతంగా పూర్తిచేసారు.

## రోడ్లు, ట్రాఫిక్ :

- మెయిన్ రోడ్ల పై రద్దీ తగ్గించేందుకు లింక్ రోడ్లు అభివృద్ధి చేసారు.

  మూసాపేట, హైటెక్ సిటీ మధ్య రోడ్డు అభివృద్ధి చేసారు. ఐ.డి.ఎల్., కైతలాపూర్ మధ్య కొత్త రోడ్డు వేయించారు. కైతలాపూర్, మాదాపూర్ మధ్య, బోరబండ హైటెక్ సిటీ మధ్య, బేగంపేట ఐ.జి.పురం మధ్య, ఐ.జి.పురం నుండి శ్యాంలాల్ బిల్డింగ్ దాకా రోడ్లను అభివృద్ధి చేశారు.
- బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా, మూసాపేట్ జంక్షన్, కెపిహెచ్‌బి ఫేజ్-1 దగ్గర, జెఎన్‌టియు చౌరస్తా దగ్గర ఫ్లై ఓవర్‌ల నిర్మాణానికి అనుమతులు సాధించారు.
- 19 కోట్ల 88 లక్షలతో బి.టి. రోడ్లు, 31 కోట్ల 82 లక్షలతో సి.సి. రోడ్లు వేయించారు.

## శాంతి భద్రతలు :

• లోక్‌సత్తా పార్టీలో రౌడీలు, గూండాలు, కబ్జాదార్లు లేరు కాబట్టి పోలీసులపై జేపీ ఎలాంటి ఒత్తిళ్ళు తీసుకురాలేదు. వాళ్ళను అరెస్టు చేయండి, వీళ్ళపై తప్పుడు కేసులు పెట్టండి, మా వాళ్ళను విడిచి పెట్టండి అని జేపీ ఎప్పుడూ పోలీసులకు ఫోన్ చేయలేదు. అందుకే కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఓ ప్రశాంత వాతావరణాన్ని జేపీ నెలకొల్పగలిగారు.

## పార్కులు :

• వసంతనగర్, మోతీనగర్, ప్రశాంత్‌నగర్‌లలో పార్కులను అభివృద్ధి చేయడంతో పాటు, నియోజకవర్గంలో చాలా పార్కులలో సౌకర్యాలు మెరుగుపరచారు.

## సంక్షేమం :

• 34 వేల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇప్పించారు, మూడువేల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇప్పించారు. అర్హులయిన వృద్ధులకి పెన్షన్లు ఇప్పించారు.

## కబ్జాల నిరోధం :

• చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా ఫెన్సింగ్‌లు వేయించారు. వందల కోట్ల విలువ చేసే భూములను ప్రజల భవిష్యత్ అవసరాల కోసం కాపాడారు.

## పాఠశాలల అభివృద్ధి :

• ప్రభుత్వ స్కూళ్ళలో అదనంగా 74 తరగతి గదులు కట్టించారు.

• ఆడపిల్లల ఇబ్బందులు తొలగించడం కోసం స్థలం ఉన్న ప్రతి గవర్నమెంట్ స్కూల్‌లో నీటి సదుపాయంతో కూడిన టాయిలెట్లు కట్టించారు.

## విద్యుత్ :

• లో-వోల్టేజ్ సమస్య పరిష్కరించడానికి మెట్రో, జెఎన్‌టియు, కైతలాపూర్‌లలో సబ్‌స్టేషన్‌లు ఏర్పాటు చేయించారు. పెద్దసంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టించారు.

## హైటెక్ సిటీ ఫ్లై ఓవర్ :

• రైల్వే, హెచ్.ఎం.డి.ఏ, జిహెచ్‌యంసిల మధ్య సమన్వయం, సహకారం లేక ఆలస్యమైన హైటెక్ సిటీ ఫ్లై ఓవర్ నిర్మాణం జేపీ అలుపెరుగని కృషి వల్లే సాధ్యపడింది. ప్రజలు ఇప్పుడు దానిని జేపీ బ్రిడ్జి' అని పిలుచుకుంటున్నారు.

## ఉపాధి :

• జాబ్‌మేళాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా వందలమందికి ఉపాధి కల్పించారు.

• మహిళలకు టైలరింగ్, జూట్ బ్యాగుల తయారీ లాంటి స్వయం ఉపాధి కార్యక్రమాలలో శిక్షణ ఇప్పించారు.

## యూసఫ్‌నగర్ బస్తీ రూపురేఖలు మార్చేసిన జేపీ :

- మోతీనగర్ డివిజన్‌లోని యూసఫ్‌నగర్ బస్తీని జేపీ దత్తత తీసుకున్నారు. ఒకప్పుడు రోడ్లు, డ్రైనేజి, మంచినీరు లాంటి కనీస సౌకర్యాలు కూడా లేని ఈ బస్తీని ఇప్పుడు అన్ని సౌకర్యాలతో ఒక మంచి కాలనీలాగా అభివృద్ధి చేశారు.

**జేపీకి సొంత వ్యాపారాలు లేవు. అందుకే తన నియోజకవర్గానికి అయిదేళ్ళలో 500 రోజులకు పైగా కేటాయిస్తే.. మిగిలిన 1325 రోజుల్లో ఎక్కువ సమయాన్ని రాష్ట్ర, జాతీయ సమస్యల పరిష్కారం కోసం కేటాయించారు.**

**రాష్ట్ర, జాతీయ స్థాయిలో జేపీ సాధించిన విజయాలలో కొన్ని...**

- వాన్‌పిక్ అవినీతిపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీశారు, భూకేటాయింపులు రద్దు చేయించారు.
- విద్యుత్, వ్యవసాయ సంక్షోభాలు, పట్టణాలు, నగరాల్లో మౌలిక సదుపాయాలు. ఇలా అన్ని సమస్యలపై అసెంబ్లీలో గణమెత్తారు, ప్రభుత్వాన్ని నిలదీశారు, పరిష్కారాలు సూచించారు.
- నగరంలో మంచినీటి సమస్య తీర్చడానికి అన్ని పార్టీల ఎమ్మెల్యేలను కూడగట్టి కృష్ణా ఫేజ్3ని సాధించారు.
- వరి రైతుల కోసం రైతు సత్యాగ్రహ యాత్ర చేసి, రైతులకు 3600 కోట్ల లాభం కలిగేలా చేసారు.
- రాష్ట్ర విభజనపై మూడు ప్రాంతాలకు ప్రయోజనం కలిగే కీలక సవరణలు ప్రతిపాదించారు. వాటిలో చాలావరకు ఆమోదం పొందాయి.
- అవినీతిని అరికట్టే లోక్‌పాల్ బిల్లుకు కీలక సవరణలు ప్రతిపాదించి, విజయం సాధించారు.
- ప్రశాంత్ భూషణ్‌తో కలిసి సుప్రీంకోర్టులో కేసు వేసి, 2జీ స్కాంలో టెలికాం కంపెనీలు పొందిన స్పెక్ట్రం లైసెన్సులు రద్దు చేయించారు. ఫలితంగా దేశం ఒక పెద్ద నష్టం నుంచి బయటపడడమే కాక, కేంద్ర ప్రభుత్వానికి 50 వేల కోట్ల రూపాయలకు పైగా లాభం వచ్చింది.

**జేపీకి ఓటు వేసి మన ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం వల్ల మన నియోజకవర్గానికి, మన రాష్ట్రానికి, మన దేశానికి ఎంత ప్రయోజనం కలిగిందో చూశారా..! అందుకే..**

**జేపీకి ఓటు వేసినందుకు గర్వపడదాం..లోక్‌సత్తా పార్టీ బాటలో నడుద్దాం ..**

# ఈల గుర్తుకు మళ్ళీ ఓటేద్దాం...

win.loksatta.org

ప్రచురణ కర్త : కటారి శ్రీనివాసరావు, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రోడ్ నెం.13, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034.
ఫోన్ : 040 23311817. ముద్రణ : అపర్ణ గ్రాఫిక్స్, కాచిగూడ, హైదరాబాద్. ప్రతుల సంఖ్య : 10,000